కారు నుంచి పొగలు

కారు నుంచి పొగలు వస్తున్న దృశ్యం

తాటిచెట్లపాలెం, ఆగస్టు 14: నడుస్తున్న కారులో నుంచి హఠాత్తుగా పొగలు రావడంతో కారు డ్రైవర్‌తోపాటు చూసేవారు భయాందోళనకు గురయ్యారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు...శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో నాలుగులేన్ల రహదారిపై ఎన్‌ఏడీ నుంచి తాటిచెట్లపాలెం వైపు ఓ కారు వస్తోంది. ఊర్వశి జంక్షన్ వద్దకు వచ్చేసరికి ఇంజిన్ నుంచి పొగలు రావడంతో డ్రైవర్ కారు నిలిపి బయటకు వచ్చేశాడు. ప్రయాణికులు ఎవరూ లేకపోవడం, డ్రైవర్ తప్పించుకోవడంతో ప్రాణనష్టం జరగలేదు. కాసేపటికి మంటలు వచ్చినా ఈలోగా అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలు అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్‌తో బ్యాటరీ నుంచి మంటలు చెలరేగినట్లు గుర్తించారు. కంచరపాలెం పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూశారు.

రైల్వేలో పరిశుభ్రత వారోత్సవం

విశాఖపట్నం, ఆగస్టు 14(ఆంధ్రజ్యోతి): రైల్వేలో స్వచ్ఛ రైల్వే- స్వచ్ఛ భారత్ పేరిట పరిశుభ్రత వారోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెల 10న ప్రారంభించిన పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కరోనా నేపథ్యంలో ప్రయాణికులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులు నిర్ణయించారు. ఆ మేరకు రైల్వేస్టేషన్‌తో పాటు ట్రాక్‌లు, కార్యాలయాలు, ప్రాంగణాలు అన్నింటిలోను నిత్యం పారిశుధ్య పనులు చేపడుతున్నారు. ఉన్నతాధికారులు దగ్గరుండి వాటిని పర్యవేక్షిస్తున్నారు.

పరిశుభ్రతా వారోత్సవాలలో పాల్గొన్న సిబ్బంది

రైల్వేస్టేషన్‌లోనే స్వాతంత్ర్య వేడుకలు

ఏటా స్వాతంత్ర్య దినోత్సవం రైల్వే స్టేడియంలో నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి వర్షాలు కురుస్తున్నందున స్టేషన్‌లో 1వ నంబరు గేటు పోర్టికో దగ్గర నిర్వహిస్తున్నారు.

కలకలం రేపిన 'ఆంధ్రజ్యోతి' కథనం

- గంగసాని అగ్రహారం భూములు పరిశీలించిన నిఘా అధికారులు
- అధికార పార్టీలో తీవ్ర చర్చ

విశాఖపట్నం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఆనందపురం మండలం గంగసాని అగ్రహారం భూముల వ్యవహారంపై 'డామిట్! కథ అడ్డం తిరిగింది...' అనే శీర్షికతో శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనం అధికార, రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారిన ఈ భూ వివాదంపై ప్రభుత్వ నిఘా వర్గాలు ఆరా తీశాయి. ఆ విభాగానికి చెందిన కొందరు అధికారులు శుక్రవారం గంగసాని అగ్రహారం వెళ్లి 3/1 నుంచి 3/4 వరకు సర్వే నంబర్లలో గల 103 ఎకరాలను పరిశీలించి ఫొటోలు తీసుకున్నారు. స్థానికంగా పలువురితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆనందపురం రెవెన్యూ అధికారుల నుంచి సమాచారం సేకరించారు. కాగా ఆ భూమిపై తమకు హక్కులు వున్నాయని చెబుతున్న కొందరు

ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం

కూడా గంగసాని అగ్రహారం వెళ్లారు. ఆ ప్రాంతంలోనే కొంతసేపు సమావేశం అయ్యారు. భవిష్యత్తు ప్రణాళికపై చర్చించేందుకు నగరంలో మరోమారు భేటీ కావాలని నిర్ణయించుకున్నట్టు ఆనందపురం మండలానికి చెందిన అధికార పార్టీ నేత ఒకరు తెలిపారు. కాగా ఈ భూమి వ్యవహారం అధికార పార్టీలో తీవ్ర చర్చనీయాంశమైంది. ఏ ఇద్దరు నాయకులు కలిసినా దీని గురించే మాట్లాడుకోవడం కనిపించింది. కాగా కలెక్టరేట్ నుంచి కొందరు అధికారులు ఆనందపురం తహసీల్దార్ కార్యాలయం సిబ్బందిని వాకబు చేశారు. సెటిల్‌మెంట్ అధికారి ఆదేశాలతో అప్పటి ఆనందపురం తహసీల్దార్ కాశీవిశ్వేశ్వర ఆలయం పేరిట ఆ 103 ఎకరాలకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీచేసినట్టు ఒక అధికారి తెలియజేశారు. అయితే లీజుదారులు కోర్టును ఆశ్రయించి స్టే పొందారన్నారు. భూములకు పట్టాదారు పాస్ పుస్తకాల జారీపై లీజుదారులు పెట్టుకున్న అప్పీల్‌పై విచారణ చేపట్టాలా? లేదా అనేది సీసీఎల్‌ఏ నిర్ణయం మేరకు వుంటుందని సీనియర్ రెవెన్యూ ఉద్యోగి ఒకరు వ్యాఖ్యానించారు.

24న అప్పన్న పాలక మండలి సమావేశం

సింహాచలం, ఆగస్టు 14: వరాహలక్ష్మీనృసింహస్వామి పాలకమండలి తొలి సమావేశం ఈనెల 24న నిర్వహించనున్నారు. శుక్రవారం పాలకమండలి సభ్యులు అప్పన్నను దర్శించుకున్న అనంతరం దేవస్థానం ఈవో భ్రమరాంబను కలిసి పాలకమండలి సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా సింహగిరి ఘాట్‌రోడ్డులో విద్యుత్ దీపాలతో శంఖు, చక్ర, తిరునామాలను ఏర్పాటు చేయాలని, సింహగిరిపై కల్యాణ మండపం నిర్మించాలని ఈవోను పాలకమండలి సభ్యులు కోరారు. ఈఅంశాలపై 24న జరిగే సమావేశంలో చర్చించవచ్చని తెలిసింది. ఈవోను కలిసిన వారిలో పాలక మండలి సభ్యులు వారణాసి దినేష్‌కుమార్, సూరిశెట్టి సూరిబాబు, కేవీ నాగేశ్వరరావు, శిరిపురపు ఆశాకుమారి, దాడి దేవి, జి.మాధవి, డొంకాడ పద్మావతి ఉన్నారు.

ఈవోతో సమావేశమైన ట్రస్టీలు

కరోనాపై అవగాహన రథం ప్రారంభం

మహారాణిపేట, ఆగస్టు 14: కరోనాపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన అవగాహన రథాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు నగర పోలీస్ కమిషనర్ ఆర్.కె.మీనా సమక్షంలో శుక్రవారం ప్రారంభించారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సహకారంతో ఈ రథాన్ని రూపొందించారు. కరోనాపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ముందు జాగ్రత్తలు తెలియజేసేందుకు దీన్ని ఏర్పాటు చేశారు. డీసీపీ ఐశ్వర్య రస్తోగి, డీసీపీ వి.నురేష్‌బాబు, ఏడీసీపీ కె.ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ముత్తంశెట్టి

రాష్ట్రపతి మెడల్‌కు సత్యనారాయణ ఎంపిక

ఆరిలోవ, ఆగస్టు 14: కేంద్ర కారాగారంలో హెడ్ వార్డర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సంపత్‌రావు సత్యనారాయణ రాష్ట్రపతి మెడల్(ప్రెసిడెంట్ అవార్డు)కు ఎంపికైనట్టు జైలు సూపరింటెండెంట్ ఎస్. రాహుల్ తెలిపారు. పీఎంపాలేనికి చెందిన సత్యనారాయణ వార్డర్‌గా 1995లో విధుల్లో చేరారు. తొలుత విశాఖపట్నం బోస్టర్ స్కూల్, తరువాత విశాఖ కేంద్ర కారాగారం, అనంతరం చర్లపల్లి, రాజమండ్రి సెంట్రల్ జైళ్లలో పని చేసి విశాఖకు పదోన్నతిపై వచ్చారు.

సెలవులో జిల్లా రిజిస్ట్రార్

- అమలులోకి రాని కొత్త భూముల ధరలు
- సోమవారం నుంచి పూర్తి స్థాయి రిజిస్ట్రేషన్లు

విశాఖపట్నం, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొత్త భూముల రేట్లు ఇంకా ప్రజలకు అందుబాటులోకి రాలేదు. ఈ నెల పదో తేదీ నుంచి వీటిని అమలు చేయాల్సి ఉంది. ప్రజలకు తెలిసేలా వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. సాంకేతిక కారణాల వల్ల ఈ పనులు ఇప్పటివరకు పూర్తి కాలేదు. సబ్ రిజిస్ట్రార్లు వారి పరిధిలో పెరిగిన భూముల ధరలను అప్‌లోడ్ చేసి, జిల్లా రిజిస్ట్రార్‌కు లెటర్ పంపించాలి. అన్నీ సక్రమంగా చేశామని, పరిశీలించి వాటిని ఆమోదించాలని కోరాలి. ఆ తరువాత జిల్లా రిజిస్ట్రార్ వాటిని చూసి సవ్యంగా ఉంటే 'మేక్ ఎఫెక్ట్' ఆమోద ముద్ర వేస్తారు. అప్పుడు అవి వెబ్‌సైట్‌లో కనిపిస్తాయి. అయితే సర్వర్ సమస్య వల్ల సబ్ రిజిస్ట్రార్లు అనుకున్న సమయంలో ఆ పనులు పూర్తి చేయలేకపోయారు. ఎట్టకేలకు శుక్రవారం నాటికి అంతా వారి పనులు పూర్తి చేసి, జిల్లా రిజిస్ట్రార్‌కు లెటర్లు పంపించేశారు. అయితే జిల్లా రిజిస్ట్రార్ కె.మన్మథరావు ఆరోగ్యంగా సరిగా లేక సెలవు తీసుకున్నారు. దీంతో ఆయన ఆమోద ముద్ర వేయలేకపోయారు. ఇన్‌చార్జిగా ఎవరైతే బాధ్యతలు తీసుకుంటారో వారు ఆ పని పూర్తిచేస్తే తప్ప ప్రక్రియ పూర్తి కాదు. సోమవారం నాటికి ఇవన్నీ పూర్తయి కొత్త రేట్లు అందుబాటులోకి వస్తాయని సమాచారం. ప్రస్తుతం చాలా కార్యాలయాల్లో కరోనా ఎఫెక్ట్ వల్ల సిబ్బంది విధులకు హాజరు కావడం లేదు. ఓ మూడు కార్యాలయాలు మాత్రం అందుబాటులో ఉన్నాయి. వారి దగ్గర మాన్యువల్ బుక్‌లో వివరాలు ఉండటంతో ఎవరైనా రిజిస్ట్రేషన్‌కు వస్తే వాటి ప్రకారం చేస్తున్నారు. ఏదేమైనా సోమవారం నుంచి అన్నీ సర్దుకుంటాయని అధికారులు చెబుతున్నారు.

అప్పన్న నిత్యాన్న ప్రసాద పథకం వార్షికోత్సవం

సింహాచలం, ఆగస్టు 14: వరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో అమలు చేస్తున్న నిత్యా న్న ప్రసాద పథకం 31వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఏఈవో కెకె రాఘవకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పాయసాన్ని తయారు చేసి స్వామివారికి నివేదించారు. అనంతరం ఆలయ దక్షిణ రాజగోపురం వద్ద అప్పన్న దర్శనానికి వచ్చే భక్తులకు అన్న ప్రసాద విభాగ సిబ్బంది పాయసాన్ని పంపిణీ చేశారు.

భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న ఆలయ సిబ్బంది

అప్పన్న ఆలయంలో కుంకుమార్చనలు

సింహాచలం, ఆగస్టు 14: శ్రావణమాస చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని సింహ గిరిపై వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవేరికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రభాత ఆరాధనల అనంతరం పురోహితులు కరి సీతారామాచార్యులు సారథ్యం లో అర్చకులు లక్ష్మీసహస్రనామావళిని పఠిస్తూ లక్ష కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి సహస్రనామార్చన, కుంకుమ పూజలు చేశారు.

కుంకుమ పూజలో పాల్గొన్న అర్చకులు

Happy Independence Day
TDR for Sale
with user Validation & Complete Transfer Process
Recruitment of
DEVELOPMENT SITES & LANDS
VIZAG OFFICE
Flat No.204, Vasavi Towers, Near Laddu Gopal, Main Road, MVP Colony.
Cell: 92 92 15 15 15

Happy Independence Day
LRS
Land Regularisation Scheme
మీ స్థలాలను ఉడా అప్రూవల్ స్థలంగా మార్చబడును
CREATIVE PLANNERS
Narasimhanagar Rythu Bazaar, Akkayyapalem, Vizag. Ph: 9652762299, 9573911955

HAPPY INDEPENDENCE DAY
WANTED
DISTRIBUTORS / SUB DISTRBUTORS
KN-95, N-95 Masks, Sanitizers and Mobile Accessories
MOBILE WORLD
Vizag. Ph: 8886948143
0891-4880737
Wholesale & Retails
Branches : Guntur & Bangalore
Wanted Marketing Executive, Computer Operator

HAPPY INDEPENDENCE DAY
స్పాట్ క్యాష్ (SPOT CASH)
మీ 2 వీలర్స్ అమ్మాలంటే సంప్రదించండి. 10 నింలలో మార్కెట్ ధర కంటే మంచి రేటు ఇప్పబడును. రికార్డ్ ట్రాన్స్‌ఫర్‌కు మాది గ్యారంటీ.
సిరి ఆటో కన్సల్టెన్సీ (2 వీలర్స్)
రైల్వే న్యూ కోలని, వైజాగ్ - 16.
9848132791, 9848864998
9441170664, 9542948999

Happy Independence Day
FLAT FOR SALE
Deluxe Flat 2 BHK 970 sft., 810 sft. E/F
1100 sft., 960 sft. South & North Face
Under Construction Eashion Heights
including all aminities False Ceiling, Wooden Cupboards, Generator Backup, CCTV Outdoor.
Project : at Saripalli, Rayavanipalem Road, PENDURTHI, Near 6 Lane Highway Jn.
Cell: 9866529795, 9550033688, 9346071602

MVR CONSULTANCY
LAND FOR SALE
* 2.7 Acres agriculture land @ 35k per Cent Nr. Alamanda.
* 2 Acres Mango garden @ 85K per Cent in Kirla village.
* 58 Cents Mango garden on the main road, Kantakapalli, Vizianagaram road.
* 1.5 Acres Agriculture land Near Malliveedu.
9848372035

Happy Independence Day
VANI LODGE
D.No.27-1-16, Vani Arcade, Opp. Hotel Dolphin, VSP-04.
Ph: 0891-6604111/222/333, Cell: 9866388457

ANTI PUNCTURE GEL & TYRE COOLANT
మా కస్టమర్లకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.
యాంటి టైర్ పంక్చర్ జెల్ వాడండి
మీ వాహనానికి పంక్చర్ రూపంలో కలిగే ఆటంకానికి స్వస్తి పలకండి
Marketing & Distributed by : DURGA ENTERPRISES
For Andhra Pradesh & Telangana 85002 22999

FLATS FOR SALE
Happy Independence day
200 meters to Atchutapuram Junction, Near SBI.
Gated community with Gym, Jogging track.
Book in a month @ 2900/- per Sq.ft.
2BHK & 3 BHK 1000, 1100, 1360
8500657857

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కోరాడ నాగభూషణరావు
మాజీ AMC ఛైర్మన్, భీమిలి
కోరాడ రాజబాబు
మాజీ మండలాధ్యక్షులు, ఆనందపురం
సీనియర్ టీడీపీ నాయకులు, భీమిలి నియోజకవర్గం
తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
YSRCP నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు విశాఖ నగర వాసులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
తోట రాజీవ్ YSRCP నాయకులు
ఎం. రాఘవరావు YSRCP నాయకులు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ R.S.D.P. అప్పల నరసింహరాజు గారు
మాజీ మంత్రివర్యులు
తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 74వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..
చరకాని సూరినాయుడు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
నేలతేరు గ్రామం, ఆనందపురం మండలం

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
నిగర్వి, స్నేహశీలి, నిరాడంబరులు యువజన వ్యవహారాల శాఖామాత్యులు
గౌ॥శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారికి (అవంతి శ్రీనివాస్)
మరియు YSRCP నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
గొర్లిపాటి పెద ఎర్రినాయుడు
భీమిలి AMC మాజీ వైస్ ఛైర్మన్
అనంతవరం గ్రామం, పద్మనాభం మండలం
గొర్లిపాటి వెంకటలక్ష్మి
మాజీ వైస్ ఎం.పి.పి.
అనంతవీరం గ్రామం, పద్మనాభం మండలం

74వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మరియు సిబ్బందికి, శ్రేయోభిలాషులకు
74వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
చైతన్య
మహిళా జూనియర్ కళాశాల
మహిళా డిగ్రీ కళాశాల
మహిళా పి.జి. కళాశాల
(ఆం.ప్ర. ప్రభుత్వంచే గుర్తించబడినవి)
చైతన్య నగర్, పాత గాజువాక-26.
ఫోన్ : 0891-2747250, 2757592

74వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, 74వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
APPLE I EM SCHOOL
(Under the Management of Sree Krishna Academy
Regd. No.1067/1993)
27-1-203/2, Srinagar, Gajuwaka (P.O.), VSP-26 (A.P.)
Ph: 0891-6581111, 9703878899, 9440631628, 9985134455
SREE KRISHNA JUNIOR COLLEGE
(Sponsored by Sree Krishna Academy, Regd. Society No.1067 of 1993 dt.15-10-93)
Affiliated to B.I.E. of A.P., Vide Proceedings R.C.No.116/E3-4/1996-97 Dated 17-10-1996
Mango Grove, Srinagar, Gajuwaka (P.O.) NH-5, VSP-26
Ph: 0891-2515657, 2744496, 2744498, 2761634, 2768133
T. SUBBARAMI REDDY & T. BALARAMAKRISHNA
DEGREE AND P.G. COLLEGE
(Affiliated to Andhra University : Accredited by NAAC : Approved by UGC)
Mango Grove, Srinagar, Gajuwaka (P.O.), Visakhapatnam-530026. PBX: 2515657, 2744496.
Off: 2744497, 2759920, 2761634, 2768133
Website: www.tsrtbkcollege.com E-mail: principal.tsrtbk@gmail.com

kotak® కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: 27, BKC C27, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(E), ముంబాయి 400051
శాఖ కార్యాలయం: # 2వ అంతస్తు, ది ఛాంబర్స్, ప్లాట్ నం.10-1-8/20, డాక్టర్ ఆప్ లాంప్స్, విశాఖపట్నం-530003

వేలం సహిత అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు అనగా 1.శ్రీ వుడిగ సాయి ప్రకాశ్, తండ్రి తమ్మారావు వుడిగ, నివాసం డోర్ నం.43-5-19/10, ఫ్లాట్ నం.ఎఫ్-2, సంపత్ ఎన్‌క్లేవ్, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం-530016, ఆంధ్రప్రదేశ్, మరియు: శ్రీ వుడిగ సాయి ప్రకాశ్, రీజనల్ ఆఫీస్ ఆఫీస్ (MES), MES కాంప్లెక్స్, మల్ హైర్డ్, సికింద్రాబాద్-09 తెలంగాణలో ఆఫీసర్ అఫీషియేట్ పని చేస్తున్నారు. మరియు శ్రీ వుడిగ సాయి ప్రకాశ్, ఇం.నం.54-20/6-1, కమర్షియల్ ఆఫీసర్స్ కాలనీ, రింగ్ రోడ్, విజయవాడ-520008, ఆంధ్రప్రదేశ్, మరియు శ్రీ వుడిగ సాయి ప్రకాశ్, ఫ్లాట్ నం.201, 1వ అంతస్తు, RR ఫ్లాట్స్, అశోక్ నగర్, దినముతివాడ, విశాఖపట్నం-531173, ఆంధ్రప్రదేశ్ వారి నుండి 29 అక్టోబర్ 2019 నాటికి బకాయి మొత్తం రూ.17,77,594.88ps (రూపాయలు పదిహేడు లక్షల డెబ్భై ఏడు వేల ఐదు వందల తొంభై నాలుగు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు వర్తించు రేట్లు వంటగా దానిపై వడ్డీ మరియు వర్తించు విధంగా తదుపరి వడ్డీ, చెల్లింపు మరియులేదా వసూలు వరకు భవిష్యంలో బడిన అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా రాబట్టుకొనుటకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9వ క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి దారా చేపకొనబడిన స్వాధీనానికి అనుగుణంగా, "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన దిగువ ఇందులో ఇచ్చిన వివరాల ప్రకారం స్థిరాస్తులను వేలం ద్వారా విక్రయించుట కొరకు సీల్డ్ కవర్‌లో దిగువ సంతకందారునే ఆఫర్లు కోరబడుతున్నది.

సెక్యూర్డ్ ఆస్తి వివరణ:	రిజర్వు ధర	బయానా మొత్తం
శ్రీ వుడిగ సాయి ప్రకాశ్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తి: విశాఖపట్నం, పెందుర్తి, దినముతివాడ, ఫ్లాట్ నం.39, 40 & 41, S.నం.94/2 నుండి 8, క్రమశిక్షి నగర్ సమీపాన, అశోక్ నగర్, RR ఫ్లాట్స్, 1వ అంతస్తు, ఫ్లాట్ నం.201 కలిగిన విశాఖపట్నం వద్ద కలిగిన ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.202, దక్షిణం: ఖాళీ స్థలం, ఉత్తరం: ఖాళీ స్థలం, పశ్చిమం: ఖాళీ స్థలం. నమోదిత డాక్యుమెంట్ నం.5499/2012 ప్రకారం నమోదిత సేల్ డీడ్ తేదీ19.12.2012 క్రింద కవర్ చేయబడినది.	రూ. 30,62,500/-	రూ. 3,06,250/- (రూపాయలు మూడు లక్షల ఆరు వేల రెండు వందల యాభై మాత్రమే) (ఆనగా రిజర్వు ధరలో 10%)

కాగారు కొనుగోలుదార్లకు 17.09.2020 న ఉ.11.30 గం. నుండి మ.3.30 గం. మధ్యన అతని ప్రతినిధి/ఏజెంటు ద్వారా సదరు ఆస్తుల తనిఖీకి దిగువ సంతకందారు ఏర్పాట్లు చేయవలెను. కాగారు కొనుగోలుదారుల అభ్యర్థనపై, ఏదేని పని రోజున బ్యాంక్ పనివేళల్లో కాగారు కొనుగోలుదారులకు అతని ప్రతినిధి/ఏజెంటు ద్వారా సదరు ఆస్తుల తనిఖీకి ఏర్పాటు చేయుట దిగువ సంతకందారు పూర్తిగా సొంత నిర్ణయాన్ని బట్టి ఉంటుంది.

కవర్‌పై For purchase of property in the matter of Mr. Vudiga sai prakash(Borrower) అని అక్షరాలలో తెలుపుతూ ప్రాసి సీల్డ్ బిడ్డను పంపవలెను. పైన తెలిపిన విధంగా బయానాను అధీకృత అధికారి, కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్ భవన్ రోడ్, హైదరాబాద్-82, ఇండియా మరియులేదా కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, 2వ అంతస్తు, ది ఛాంబర్స్ హార్స్, ది.నం.10-1-8/20, డాక్టర్ ఆప్‌ల్యాంప్స్, విశాఖపట్నం-530003, ఇండియా చిరునామాకు విశాఖపట్నం వద్ద చెల్లింపయ్యేలా "కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్" పేరున పైన తెలిపిన విధంగా బయానా కొరకు షెడ్యూల్ బ్యాంక్ డీమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్‌తో సీల్డ్ ఎన్వలప్‌ను 24.09.2020 న మ.12.00 గం.లోగా బిడ్డర్లు పంపవలసిఉంటుంది మరియు వేలం/అంతర్గత బిడ్డింగ్ అదే ప్రదేశంలో 24.09.2020 న మ.1 గం.కు నిర్వహించబడుతుంది. అక్కడ బిడ్డరు హాజరు కావొచ్చును మరియు వారే ఆఫర్లను సవరించుకొనవచ్చును.

సెక్యూర్డ్ ఆస్తుల వేలం/అమ్మకం నిర్ధారణపై, అదే రోజున గెలుపొందిన బిడ్డరు/కొనుగోలుదారు బిడ్డింగ్ మొత్తంలో 25 శాతం (సదరు బయానా మొత్తంలో 10 శాతం కలుపుకుని) డిపాజిట్ చేయాలి మరియు మిగిలిన 75 శాతం మొత్తంను 15 రోజుల్లో చెల్లించవలెను, లేనిచో బిడ్డరు ఇప్పటికే చెల్లించిన పూర్తి మొత్తం బ్యాంక్ స్వాధీనం చేసుకుంటుంది.

నియమ నిబంధనలు: i) అమ్మకం దీనిలో తెలిపిన నియమాల ప్రకారం మరియు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అక్కడ అలానే" ప్రాతిపదికన్ ఖచ్చితంగా ఆమోదించబడి అధీకృత అధికారి అమ్మకం నియమ నిబంధనలలో మరియు నియమనిబంధనలను మార్చు లేయులకు లేదా పరివర్తన చేయులకు పూర్తి హక్కులది. ii) పైన ఇందులోని షెడ్యూలులో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారి తన పరిజ్ఞానం మేరకు తెలియజేయబడినవి, అయితే ఈ ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుదునికేత లేదా చదవలిపెట్టబడినటువంటి వివరంగాను అధీకృత అధికారి బాధ్యత వహించరు. iii) సెక్యూర్డ్ ఆస్తి రిజర్వు ధరకంటే తక్కువకు విక్రయించబడదు. అత్యధిక బిడ్డరు అమ్మకం నిర్ధారించబడుతుంది. అయితే, అత్యధిక బిడ్డరు లేదా ఏదైనా లేదా అన్ని బిడ్డరు అంగీకరించుటకు అధీకృత అధికారి క్కుబడి ఉందు మరియు ఏ కారణం తెలుపకుండా ఏదైనా బిడ్‌ను అంగీకరించు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కు మరియు నిర్ణయం కలిగివున్నారు. iv) బిడ్ దాఖలు సమయంలో బిడ్డర్ల సృష్టమైన దాక్యుమెంట్ల ద్వారా తమ గుర్తింపు రుజువు దాఖలు చేయాలి మరియు ప్రతినిధి హోదాలో వారు వేలంలో పాల్గొన్నట్లయితే ప్రిన్సిపల్‌కి సరియైన అథరైజేషన్‌లెటర్/పవర్ ఆఫ్ అటార్నీ మొదలి ఫొదా దాఖలు చేయాలి. v) ఎట్టి సందర్భంలోనూ బిడ్డు ఉపసంహరించుకొనుటకు బిడ్డరు అనుమతించబడదు. vi) బిడ్డు తిరస్కరించబడినచో, ప్రైవేట్ ట్రీటీ ద్వారా ఆస్తుల విక్రయానికి ఇతర పార్టీలు లేదా ఎవరేని బిడ్డర్లతో అధీకృత అధికారి సంప్రదించవచ్చును. vii) రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ, వేస్తులు ప్రొరాతో కలిసి అన్ని చట్టబద్ధమైన బకాయిలు/కరా కొనుగోలుదారులే భరించవలసి ఉంటుంది. viii) సరదు ఆస్తులకు సంబంధించి అన్ని బిడ్డింగ్స్ అనగా మున్సిపల్ పన్నులు, నిర్వహణ/సొసైటీ చార్జీలు, ఎలక్ట్రిసిటీ మరియు వాటర్ చార్జీలు మరియు ఏదైనా ఇతర బకాయిలు లేదా మన్నులు గెలుపొందిన బిడ్డరు/కొనుగోలుదారు చెల్లించాలి. ix) గెలుపొందిన బిడ్డరు TDS నిమిత్తం అమ్మకం ధరలో 1 శాతం (సేల్ ప్రొసీడ్స్ మొత్తంలో) చెల్లించాలి, మరియు అమ్మకం ధరలో పూర్తి మొత్తాన్ని డిపాజిట్ చేయాలి (TDS నిమిత్తం 1శాతం తగ్గించుకుని). అధీకృత అధికారిచే ఆఫర్ స్వీకరించిన 15 రోజుల్లోగా లేదా అధీకృత అధికారిచే యోగ్యమని భావించబడిన సరదు ఇతర పొడిగించబడిన కాలంలోగా బయానా సర్దుబాటు చేసుకోవలసి ఉంటుంది, లేనిచో బయానా స్వాధీనం చేసుకొనబడుతుంది. x) రిజర్వు ధరకంటే తక్కువగల బిడ్డు తిరస్కరించబడతాయి. xi) బయానా కొరకు ఓడిడిల్ డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ లేకుండా అందిన బిడ్డు వెంటనే తిరస్కరించబడతాయి. xii) అమ్మకానికి ఉంచిన ఆస్తులకు సంబంధించి కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ లేదా దీని ఉద్యోగులు ఎవరేని వ్యక్తి నుండి ఏవిధ క్లెయిమ్‌లు కలిగి ఉండరు. xiii) బ్యాంక్‌కు తెలిసినంతవరకు ఎటువంటి ఇతర తాకట్టు రుణభారాలు లేవు. వేలం చేయబడుతున్న ఆస్తులకు సంబంధించి ప్రభుత్వానికి లేదా ఇతరులకు ఏవిధ ఇతర బకాయిలు లేదా ఏదేని చార్జ్, తాకట్టు రుణభారాలకు అధీకృత అధికారి లేదా బ్యాంక్ బాధ్యత వహించరు. కాగారు బిడ్డరు చట్టబద్ధ బకాయిలు, ఆస్తి పన్ను, విద్యుచ్ఛ్, ఎలక్ట్రిసిటీ బకాయిలు వగైరాతో కలుపుకుని ఆస్తి తాకట్టు రుణభారాలకు సంబంధించి వారి సొంత విచారణలు చేసుకొనవలెను. xiv) అమ్మకానికి ఖరారు చేసిన తేదీనకు ముందుగా లేదా ఏ సమయంలోనైనా రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల తరపున బ్యాంకుకు అంగీకారయోగ్యమైన విధంగా వారిచే భరించబడిన అన్ని